1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | మార్చి 30, 2024 | www.navatelangana.com

చిట్యాలలో కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణ కేంద్రంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు .పట్టణంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు, పలు వార్డుల మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని నల్గొండ డీఎస్పీ కె.శివరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్సై సైదా బాబు స్థానిక పోలీస్ సిబ్బంది కవాతులో పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-పెద్దవూర



సాగర్‌తిరుమలగిరి మండలం జమ్మనకోట తండలో గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రమావత్ లక్ష్యానాయక్ శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ మాట్లాడు తూ గత కొన్ని రోజులుగా ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి 35 నుంచి 40 డిగ్రీలు దాకా పెరిగిపోతోందని గ్రామం లో తాగునిటీ ఎద్దది నెకొందని అన్నారు. అందుకే నావంతు ఈ వేసవిలో తాండవాసులకు చలివేంద్రం ద్వారా తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ శివ,రమావత్ ముని,రమావత్ రమేష్, మేరావత్ మహేష్, రమావత్ సుమన్, రమావత్ బాలాజీ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ మత్తులో.. యువత చిత్తు



- ఉద్యోగులు,యువతనే టార్గెట్
- తక్కువ కాలంలో ఎక్కువ సంపాదనే లక్ష్యంగా యువత
- మధ్యతరగతి కుటుంబాల్లో చిచ్చు రేపుతున్న బెట్టింగ్

బెట్టింగ్..బెట్టింగ్..బెట్టింగ్.... సరదాగా మొదలెడితే అదే వ్యసనంగా మారి కుటుంబాలకు కుటుంబాలే చిన్నాభిన్నమైన సంఘటనలు కోకొల్లలు.. ఒక్కసారి ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటైతే దాని నుంచి బయటపడటం చాలా కష్టం. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ బెట్టింగ్‌ల రాజ్యమే నడుస్తోంది. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఆన్‌లైన్ బెట్టింగ్‌లు.. క్రమేణా పల్లెలకూ పాకాయి. అంతటితో ఆగకుండా.. విద్యార్థుల చదువులను నాశం చేస్తున్నాయి. మధ్య తరగతి కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి.

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఉద్యోగులు,యువతనే టార్గెట్ గా తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదనే లక్ష్యంగా వంద పెట్టండి వెయ్యి గెలుచుకోండి అని పలు ఆన్‌లైన్ యాప్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఒకప్పుడు ఎక్కడో సందుగొందుల్లో గుట్టుగా సాగిపోయే ఈ బెట్టింగ్ వ్యవహారం... ఇప్పుడు పలు యూట్యూబ్ ఛానళ్ళు, వెబ్‌సైట్ల ద్వారానే కాకుండా మొబైల్ యాప్‌ల రూపంలోనూ అమాయకుల జేబులు కొల్లగొడుతున్నాయి. ఆన్‌లైన్‌లో తారస పడుతున్న ప్రకటనలు క్షణాల వ్యవధిలో ఖాతాలు ఖాళీ చేస్తున్నాయి. పందేల మోజులో పడి కొందరు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసుకుంటుంటే.. నష్టపోయిన మరికొందరు యువకులు మోసాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న ఈ తరహా మోసాలు కలవర పెడుతున్నాయి.

ఉద్యోగులు,యువతనే టార్గెట్

ఉద్యోగులనే టార్గెట్ చేస్తూ కొన్ని ఆన్‌లైన్ వెబ్ సైట్ మయాలోపడేసి ఉన్నదంతా దోచేస్తుంది.ఐపిఎల్,స్నూకర్,క్యాషినో ఇలాంటి తరహా అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ యువత,ఉద్యోగులను నట్టేట ముంచేస్తుంది.నేటి ఆధునిక కాలంలో యువత తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగుల్లో పెట్టుబడులు పెడుతూ క్రమంగా ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు. వీరిలో 18-40 ఏళ్ల వయసున్న వారే అధికంగా ఉంటున్నారు. స్నేహితుల మూలంగా, చరవాణి సహకారంతో చిన్నగా సరదాగా ప్రారంభమైన ఈ మహమ్మారి ఇల్లు, గుల్ల చేసేవరకు వదలడం లేదు. తేరుకునే సరికి పరిస్థితులు చేయిదాటిపోతున్నాయి. ఫలితంగా వీరిని నమ్ముకున్న కుటుంబీకులు దుఃఖ సాగరంలో మునుగుతున్నారు.కొంత మంది యువత ఆన్‌లైన్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతకైనా తెగించి డబ్బులు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.నాగార్జునసాగర్ లో జరిగిన వివిధ సంఘటనలే ఇందుకు నిలువెత్తు సాక్ష్యం. ఆన్‌లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ఒకరు ప్రజల సొమ్ము కాజేయగా, ఇంకొకరు బ్యాంకును మోసం చేయగా, ఇంకొంత మంది దొంగతనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ను గమనిస్తూ ఉండాలి: సీఐ బిసన్న



తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. ఆన్‌లైన్ బెట్టింగ్ జోలికి పోకుండా కట్టడి చేసే బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగాఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ అయినా మహాదేవ్,దఫా బెట్, ఓనిక్స్ బెట్, రమ్మి కల్చర్, గల్లి బెట్, మొదలగు యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొంతమంది దొంగతనాలకు, వ్యసనాలకు బానిసవుతున్నారు. యువత బెట్టింగ్ యాప్స్ జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి.

2న సీపీఐ(ఎం) నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా ఏప్రిల్ 2న చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరారు. కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు . పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందించకుండా దేశంలో మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తూ దళితులపై దాడులు నిర్వహించడం దారుణమన్నారు. హిందూ ముస్లింల మధ్య తగాదాలు పెడుతూ రాముడు పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్ల చట్టాలను తెచ్చి పేద ప్రజల నడ్డి విరిసిన బీజేపీకి ఈ పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులకు కర్షకులకు రైతులకు పిలుపునిచ్చారు .ఈ సమావేశానికి కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు వై.శ్రీను, వి. లింగస్వామి, వై.యాదయ్య వి.హనుమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: చౌటుప్పల్ మండల కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ ఏప్రిల్ 2న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరిగే సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, నారోజు అంజాచారి, గడగోటి వెంకటేష్, మైల సత్తయ్య చెల్లం ముత్యాలు, నామ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ మోసానికి పాల్పడిన ఉద్యోగి అరెస్టు

- ఆస్తులు అమ్మి,అప్పు చేసి 40లక్షల వరకు ఆన్‌లైన్ బెట్టింగ్
- నిందితుని నుండి సెల్ ఫోన్ రికవరీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



బ్యాంకు ఖాతాదారుల ఫిక్స్‌డ్ డిపాజిట్లను అక్రమంగా డ్రా చేసుకుని మోసానికి పాల్పడుతున్న కేసులో బ్యాంక్ ఉద్యోగిని విజయపురి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బిసన్న, ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం..తిర్మలగిరి సాగర్ మండలం జానారెడ్డి కాలనీ గ్రామానికి చెందిన కె.గిరీష్(35) నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని ఏపీజీవీబీ బ్రాంచిలో ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగిగా ఉంటూ ఖాతాదారులు జమ చేసిన డబ్బులు సుమారు రూ.6,57,000 రూపాయలు తన సొంత బ్యాంకును మోసగించారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలిసి జానారెడ్డి కాలనీలో ఉన్న ఉద్యోగి గిరీష్ ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతను క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి బ్యాంక్ ఖాతాదారుల డబ్బును జమ చేయకుండా క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టాడు. ఇలా బ్యాంక్ డబ్బు 6,57,000 రూపాయలు తో పాటు తన ఆస్తులు అమ్మి ,బయట అప్పులు చేసి మరో 40 లక్షల వరకు ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో పెట్టి పోగొట్టుకున్నానని నిందితుడు అంగీకరించాడు. తాను వాడిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ మహాదేవ్, దఫాపేట్,ఓనిక్స్ బెట్, రమ్మీ కల్చర్ ,గల్లీపేట్ అని వివరించారు. విచారణ అనంతరం తన వద్ద నుండి సెల్‌ఫోన్ రికవరీ చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ ,హెడ్ కానిస్టేబుల్ గురునాథం, కానిస్టేబుల్ జావీద్, హోం గార్డ్ రామ్మోహన్, నరసింహ, విజయ్, ప్రభు సిబ్బంది లను మిర్యాలగూడ డి.ఎస్.పి,సాగర్ సర్కిల్ సి.ఐ బిసన్న అభినందించడం జరిగింది.

ఆన్‌లైన్ బెట్టింగ్ అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు : సాగర్ సర్కిల్ సీఐ బీసన్న

ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బిసన్న అన్నారు. చాలామంది యువత, ఉద్యోగులు ఈ బెట్టింగ్ లోకి అలవాటు పడి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం ఈ ఆన్లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు కోరారు.

పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం సూచనల ప్రకారం శాంతి భద్రతలకు విఘాతం పాల్పడే అవకాశమున్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్, గత ఎన్నికలలో గొడవలో సంబంధం ఉన్న వారిపై నిఘా ఏర్పాటు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 155 కేసులలో 265 మందిని సంబంధిత ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశామని తెలిపారు. ప్రజలంతా తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియో గించుకునేలా వారిలో భరోసా కల్పించే విదంగా పనిచేస్తున్నామని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల, ట్రబుల్ మంగ్లర్స్, కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని ఎవరైన బైండవర్ ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యము, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని,ఎవరైన అధిక మొత్తంలో డబ్బును తీసుకెళ్తే సరైన ఆధారాలు తమవెంట ఉండాలని పేర్కొన్నారు. పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ సరైన ఆధారాలు లేకుండా పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం సీజ్ చేయబడుతాయని పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టిం గ్ కు పాల్పడడం జరుగుతుందని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. .ఎవరైన ఈలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 గానీ సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలపాలని కోరారు.



పెట్రోలియం డీలర్లకు కమీషన్ పెంచాలని నిరసన

నవతెలంగాణ-నకిరేకల్

గత 7 ఏండ్లుగా పెట్రోల్ - డీజిల్ పై డీలర్ల కు కమీషన్ పెంచకపోవటంతో ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణకేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దైద రవీందర్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయని, విద్యుత్ చార్జీలు పెరిగిపోయాయని, బంకులలో పనిచేసే సిబ్బందికి వేతనాలు పెరిగిపోవడంతో నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగి డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి డీలర్లకు కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్వకుంట్ల విజయ్ కుమార్ రావు, ప్రతినిధులు మిట్ట పూర్ణచందర్ రెడ్డి, జయం శ్రీనివాస్, వేమవరపు నర్సింహులు, బడుగుల నరేందర్, గజ్జెల శ్రీనివాస్, భాస్కర్, విజయలక్ష్మి, నాగయ్య యాదవ్, విక్రమ్, శివ, ఆకుల నాగయ్య, రమేష్, బుద్దా నాగేశ్వరరావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, రామ్మోహన్, సుధీర్ కుమార్ , సునీల్ , లక్ష్మారెడ్డి, నరేష్ , బీరవోలు వెంకట్ రెడ్డి, షేక్ సైదా, వేణు, లక్ష్మీనర్సయ్య శ్రీనివాసరావు, శ్రీనయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను కలిసిన లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన క్యామ మల్లేష్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూరు

మండలం లోని గుండ్రపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన కురుపాటి కుమార్ కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎంపిపి, కౌన్సిలర్ తోకల వెంకన్న పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.10,000 శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాసాల వెంకట్ రెడ్డి , సురేష్, గణేష్, పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా నుండి రూ.7 లక్షలు చోరీ

నవతెలంగాణ-దేవరకొండ

బ్యాంకు ఖాతా నుండి రూ.7 లక్షలు చోరీ జరిగిన ఘటన మండలంలోని ముదిగొండ పంజాబ్ నేషనల్ బ్యాంకులో గురువారం చోటుచేసుకుంది .ముదిగొండ గ్రామానికి చెందిన మారుపాకల బాలయ్య అకౌంట్ నుండి 7 లక్షలు డెబిట్ అయినట్టు మెసేజ్ రావడంతో బ్యాంకు వారిని సంప్రదిస్తే ఆన్లైన్ లో ఫ్రాడ్ జరిగిందని బ్యాంకు అధికారులు తెలిపినట్టు బాధితుడు తెలిపారు .కానీ బ్యాంకు అధికారులు పూర్తి వివరాలు ఇవ్వడం లేదన్నారు. గత 20 రోజుల క్రితం మరో వ్యక్తి అకౌంటు నుండి రూ 70 వేలు డ్రా అయినట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాలని బాధితు డు కోరారు.

వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసంతృప్తి

- బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య యాదిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పుట్టిన నేల మీద పోరాటమంటే వెరవమని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ భ్రమలు కల్పించిందన్నారు. మూడు నెలల్లోనే ఐదేండ్ల వ్యతిరేకత మూటగట్టుకుందని అన్నారు. కరువుతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి ప్రభుత్వం రూ.25వేల పరిహారం అందించాలని కోరారు. ఎంపీగా తనకు టికెట్ రావడానికి తోడ్పడిన భాస్కర్‌రావుకు సభా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదింటి బిడ్డగా తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇటువంటి చర్యలను ప్రజలు హర్షించరని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలు నేరుగా కార్యాలయానికి వచ్చి నేతలతో చర్చించవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, నల్లమోతు సిద్దార్థ, చిట్టిబాబునాయక్, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, దేవేందర్, మందడి సైదిరెడ్డి, బాలాజీనాయక్, హాతీరాంనాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పాలుట్ల బాబయ్య అమరావతి సైదులు, షోయబ్, మట్టపల్లి సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న

నవతెలంగాణ-చండూరు



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎ మున్సిపల్ చైర్ పర్సన్ తో ఒక చంద్రకళ వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గజ్జల కృష్ణారెడ్డి, పన్నాల లింగయ్య, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మిగులుదాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా మిగులుదామని జనచైతన్య ట్రస్ట్ చైర్మెన్ పినపరాళ్ల వంశీ అన్నారు శుక్రవారం కోదాడ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న మహిళకు రక్తం అత్యవసరంగా కావాలని తమ సంస్థను సంప్రదించగా వెంటనే స్పందించి ట్రస్ట్‌సభ్యులు సపావత్ వెంకటేశ్‌కు తెలియజేయగా ఆయన రక్తదానం చేయడానికి ముందు కొచ్చాడన్నారు.రక్తం అవసరం ఉన్న ప్రతిఒక్కరికి ఆపద సమయంలో తమ సంస్థ,శ్రేయోభిలాషులు ,ట్రస్ట్ సభ్యులు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారని తెలిపారు.

కత్తిసాము పోటీల్లో గుడిబండ బాలిక ప్రతిభ

- **కాంస్య పతకం సాధించిన చరితశ్రీ**

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన చరితశ్రీ అరుదైన క్రీడ కత్తిసాములో రాణించి తన ప్రతిభ చాటుకుంది. ఈనెల 25 నుండి 28 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరంలో జరిగిన నేషనల్ ఫెన్సింగ్ (కత్తిసాము) ఛాంపియన్షిప్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనిబరిచి కాంస్య పతకం కైవసం చేసుకుంది. చరిత శ్రీ తండ్రి హైదరాబాదులో హోంగార్డుగా పని చేస్తూ చరితశ్రీ కి అభిరుచి ఉన్న ఈ క్రీడలో శిక్షణ ఇప్పిస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా చరిత శ్రీ మాట్లా డుతూ విదేశాల్లో అత్యధిక ఆదరణ ఉన్న ఈ క్రీడను మన దేశంలో కూడా ఆదరణ పెరిగే విధంగా క్రీడలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతులు తెస్తానని పేర్కొంది.ఈ సందర్భంగా విజేతను పలువురు అభినందించారు.

తమ్మరబండపాలెం చెరువు కబ్జా

- **ఆక్రమణకు గురవుతున్న రావిగుంటచెరువు**
- **పట్టించుకోని అధికారులు**

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణపరిధిలోని తమ్మరబండపాలెంలోని రావిగుంటచెరువు కొంతమంది అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.పట్టణపరిధిలోని తమ్మరబండపాలెం శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ఉన్న రావిగుంటచెరువు మట్టి టిప్పర్లతో మట్టి నింపుతూ ఆక్రమణకు పాల్పడుతున్నారు. వేసవికాలం కావడం చెరువులలో నీరు లేకపోవడంతో అక్రమార్కులు చెరువులను ఆక్రమిస్తున్నారు.యథేచ్ఛగా తమ్మరబండపాలెం రావిగుంట చెరువును ఆక్రమిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. చెరువు 5.14 ఎకరాల చెరువు గతంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కోనేరులా ఉండేది.గతంలో గ్రామాలలో వీఆర్వో, వీఆర్ఏలు ఉండేవారు. ఆక్రమణకు గురైనా వారి దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కారం అయ్యేది.ప్రస్తుతం అధికారులు లేకపోవడంతో చెరువులు, ప్రభుత్వ భూములు, పల్లెప్రకృతివనాలు ఆక్రమణలకు గురవుతున్నాయి.రెవెన్యూ అధికారులు అందరూ కార్యాలయాల్లోనే ఉండడం ఫీల్డ్ మీదకు ఎవరు రాకపోవడంతో అక్రమార్కులకు వరంలా మారింది.దీంతో కొంతమంది అక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు.అంతేగాకుండా 365 జాతీయ రహదారి సమీపంలో వెళ్లడం ఇక్కడ భూములకు రెక్కలు రావడంతో భూముల ధరలు రూ.కోట్లలో పలుకుతున్నాయి.జాతీయరహదారి పక్కన సుమారు రెండున్నర కోట్ల రూపాయల పైనే ఎకరం ఉందంటే అర్థం చేసుకోవచ్చు.ఈ విధంగా కబ్జా చేసుకుంటూ పోతే చివరకు చెరువులు లేకుండా పోతాయి.భావితరాలకు నీరు అందటమే ప్రశ్నార్థకంగా మారుతుంది. నియోజకవర్గంలో అనేక చెరువులు కొంత భాగం వరకు కబ్జాలలో ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వభూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



చెరువులను ఆక్రమిస్తే సహించేది లేదు

తహసీల్దార్- సాయిగౌడ్

చెరువులను ఆక్రమిస్తే సహించేది లేదు.బండపాలెంచెరువును పరిశీలించి చెరువుకబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వభూములు కబ్జా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.



గౌడకులస్తులకు మాలాధారణ అభిషేకాలు

నవతెలంగాణ-మోతె

శ్రీ కంతమహేశ్వర స్వామి సురమాంబ కల్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద జలబిందెలు తోరణాల అలంకరణ గౌడ కులస్తులకు మాలాధారణ అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన వంగాలకిరణ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడపెద్దలు, మహిళలు, బంధువులు, పూజారులు పుల్లయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎన్నికల విధులలో ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తుంగతుర్తి,కోదాడ నియోజకవర్గంలోని ఎస్ఎస్‌టీ అధికారులు విధులలో నిర్లక్ష్యం వహించినందుకు గాను 10 మంది అధికారులకు మెమోలు జారీ చేయనైనదని, జిల్లా కలెక్టర్ నిర్వహించిన వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు 13 మంది పాల్గొనక పోవడం వలన వారికి హెచ్చరిక మెమోలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో నలుగురు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరుగురు ఎస్ఎస్‌టీ టీం అధికారులు సరైన రీతిలో విధులు నిర్వహించకపోవడంపై, విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తూ మెమోలు జారీ చేశామన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటు సద్వినియోగానికి స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు.లోక్‌సభ ఎన్నికలు 2024 నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం సూచనల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్‌సీ) లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయటానికి స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశామని తెలిపారు.



అర్హులైన వికలాంగులందరికీ ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట



అర్హత కలిగిన వికలాంగులందరికీ వికలాంగుల ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్‌నగర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వికలాంగుల సర్టిఫికెట్ కోసం స్లాట్‌బుక్ చేసుకొని సదరం క్యాంపునకు వెళ్లిన వికలాంగులకు 50 శాతం వికలాంగుల తత్వం ఉన్నప్పటికీ అధికారులు కేవలం 25 శాతం పర్సంటేజీ మాత్రమే వేస్తున్నారన్నారు. దీంతో అర్హత కలిగిన వికలాంగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు పద్ధతులలో పర్సంటేజీలు వేయడం మూలంగా వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన షేక్‌నాగుల్‌మీరాకు ప్రభుత్వం జీవిత కాలం వికలాంగులతత్వం ఉంటుందని సర్టిఫికేట్ ఇచ్చారని, కరోనా సమయంలో మూడు నెలలు వరుసగా వికలాంగుల పెన్షన్ తీసుకోకపోవడంతో పెన్షన్ ఆగిపోవడం మూలంగా అవగాహనారాహిత్యం వల్ల మరో మారు సదరన్ క్యాంపునకు వెళ్లి టెస్ట్ చేయించుకుంటే అతడికి కేవలం 25 శాతం మాత్రమే వికలాంగుల తత్వం ఉందని డాక్టర్లు సర్టిఫికెట్ ఇచ్చారని పేర్కొన్నారు.ఈ విషయమై గతంలో కలెక్టర్, పీడీని కలిసి ఈ సమస్యను వారి దృష్టికి తీసుకుపోతే రాష్ట్ర అప్లెట్ కమిటీకి పంపిస్తామని చెప్పారన్నారు.వెంటనే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పేద వికలాంగులను ఆదుకోవాలని కోరారు.ప్రతి జిల్లాలో అప్లెట్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల పట్ల అధికారులు, ప్రభుత్వం సద్భావన కలిగి వారి సమస్యలను వెంటనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో వికలాంగుల హక్కులజాతీయ వేదిక జిల్లా గౌరవ సలహాదారులు శిరంశెట్టి రామారావు,జిల్లా సహాయకార్యదర్శి కొంపెల్లి వీరమల్లు, నాయకులు పాములవెంకటరమణ, మల్లమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మానవుల విమోచన క్రయదనమే గుడ్ ఫ్రైడే

- **పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ**

నవతెలంగాణ-చివ్వెంల

మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఖాశీంపేట గ్రామం నందు బేతెస్థ ప్రార్థన మందిరంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా 90 శాతం ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసు క్రీస్తూ అనీ, శిలువలో ప్రేమ ను గూర్చి ప్రపంచానికి బోధించారని తెలిపారు. గుడ్ ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసులకి, ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినమన్నారు.ఈ కార్యక్రమంలో అర్చ్ బిషప్ ఎంపీహెచ్‌హెచ్ మోజెస్, కొమ్ము హోసన్నా, బుడిగే నాగరాజు,పేతురు, ఆదిమళ్ల బాబు, వల్లెపుసురేష్, యడవెల్లి యేసుపాదం, మిర్యాల కళింగరెడ్డి, మామిడి కిరణ్, అబ్రహం, మీసాలపద్మ, కుంచం వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని రామాపురంలో గుడ్‌ఫ్రైడే వేడుకను రోమన్ క్యాథలిక్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏసుక్రీస్తు శిలువ మోసే కార్యక్రమం నేరేడుచర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల శిలువ మార్గాన్ని క్రైస్తవ సోదరులందరూ ఉపవాస దీక్షతో భక్తి ప్రపత్తులతో శాంతియుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్ సాగర్‌రాజు, క్రైస్తవ గుడి పెద్దలు చింతమల్ల సైదులు, వేముల ఫ్రాన్సిస్, పాశంలూకాస్, గండమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాష్‌రెడ్డి,పసల భర్తలోం, కొదమగుండ్ల బాలస్వామి,కొదమగుండ్ల శ్రీను, వేములరవి, వేముల వినోద్ పాల్గొన్నారు.

సూర్యాపేట : గుడ్‌ఫ్రైడే వేడుకలను పట్టణంలోని క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని నిర్మలా మాత దేవాలయం వద్దకు క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యేసు ప్రభువును సిలువ వేసిన దినం, గుడ్ ఫ్రైడే పవిత్రతను వివరిస్తూ సూర్యాపేట రోమన్ క్యాథలిసం విచారణ గురువు ఫాదర్ అసలు మరియన్న పరిశుద్ధ సిలువ మార్గాన్ని ప్రారంభించారు. ప్రపంచ మానవాళి పాపముల మన్నింపు కోసం ప్రభువైన యేసుక్రీస్తు సిలువ మరణం పొందారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపించిన ప్రేమ,దయా, కరుణ, జాలి మార్గంలో నడవాలన్నారు. శ్రమ దినాలలో ప్రభువు అనుసరించిన మార్గంలో ప్రయాణిస్తే జీవితం సన్మార్గంలో నడుస్తారని పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని నిర్మలచర్చి నుండి అంబేద్కర్‌బొమ్మ, శంకర్ విలాస్‌సెంటర్, తెలంగాణ తల్లి బొమ్మ కొత్త బస్టాండ్ మీదుగా నిర్మల హాస్పిటల్ వరకు సిలువ మార్గం కార్యక్రమం కొనసాగింది. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన పూజలు సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు.బుర్ర శ్రీనివాస్ ఏసుక్రీస్తు శిలువదారిగా ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వల్ల బాలస్వామి, ముక్కల మర్రెడ్డి, నాగాటిఏసుదాసు, బండశ్యామ్, పిండిగ అజయ్, విజయ్‌కుమార్ గంపలబాలయ్య, బటులుగా పట్టేటి బాలశౌరి, గోపి, కట్ట ఆనంద్, మిల్కీ రావు



చివ్వెంలలో...

ఏవిఎం సిస్టర్స్ తేరిసా ఫాతిమా, నిర్మల సిస్టర్స్ రేజీ, జాన్ మేరీ, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని ఆయా గ్రామాలలో గుడ్‌ఫ్రైడే ఆరాధనను ఘనంగా నిర్వహించారు.దూపహాడ్ మందిరం దైవ సేవకులు పాస్టర్ పాస్టర్ గంటేపంగి ఇమ్మానియేల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నన్నెపంగ ఇజ్రాయిల్, మాతంగిరవి, సైదులు, గుగ్గిళ్ళ మట్టయ్య మేకల శామ్యూల్, గుగ్గిళ్ల విజయ్, మధు, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...



డెంగ్యూపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని దూపహాడ్ గ్రామంలో మండల వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి డెంగ్యూ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీజీహెచ్ నుండి ఏలిసా టెస్ట్ ద్వారా గ్రామంలో ఒక డెంగ్యూ కేసు నమోదైందని,దీంతో పంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు.గ్రామంలో ప్రజలు అనారోగ్యం బారిన పడితే వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు.చేతులు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, కూరగాయలు, వంటపాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.పాతతొట్లలో, పాత టైర్లలో నీరు నిలవ ఉండడం వలన దోమలు వచ్చే అవకాశం ఉన్నదన్నారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.దోమల నివారణ కొరకు వీధులలో బ్లీచింగ్‌ఫౌడర్, హైడ్రోక్లోరైడ్, టేమోఫాస్ పిచికారీ చేయించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రవీందర్‌నాయక్, పీహెచ్ఎన్ అనంతలక్ష్మి, హెచ్‌ఈఓలు చంద్రశేఖరరాజు, శ్రీనివాస్,ఏఎన్ఎంలు సుజాత, నసీమా, ఆశా వర్కర్లు శారద, లక్ష్మీ, ఇందిర, సుజాత, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్లమెంట్ ఎన్నికలపై నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-చింతలపాలెం

పార్లమెంట్ ఎన్నికలపై శనివారం నిర్వహించే నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఇంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మటంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలపై ముఖ్యనాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చింతలపాలెం గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్‌చౌదరి, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.



చిలుకూరులో..

బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన టీడీపీ

నవతెలంగాణ-చిలుకూరు

పేద బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని ఆ పార్టీ జిల్లా నాయకులు కొల్లునర్సయ్య అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్‌సెంటర్‌లో ఆ పార్టీ 42వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమా వ్యక్తం చేశారు. రానున్న 2028వ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనాటికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, చిలుకూరు పీఏసీఎస్ డైరెక్టర్ కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ,మరీదు, శ్రీను,ఎస్‌కె.మస్తాన్, కొండా లక్ష్మయ్య, గుండు వీరబాబు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జెండాను ఆ పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, చిలుకూరు మండలఅధ్యక్షులు సాతులూరు గురవయ్య వేమూరి సురేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరవరపు శ్రీమన్నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు మైక్‌నాగులు, చింతలకొండలు, టేకుమట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ దాడులు- నల్లబెల్లం, సారా స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని మఠంపల్లి,పాలకవీడు మండలాల్లో శుక్రవారం దాడులు నిర్వహించి నల్లబెల్లం,సారాను స్వాధీనం చేసుకున్నామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.హైదరాబాద్ రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌తో పాటు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూర్యాపేట డీటీఎఫ్ కోదాడ,హుజూర్‌నగర్ సిబ్బంది ఆధ్వర్యంలో 40 లీటర్ల నాటుసారా,40 కేజీల నల్లబెల్లం,గ్యాస్‌స్టౌ సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. బిల్యానాయక్‌తండాకు చెందిన బానోతు సక్రి, ధరావత్ సేవ్య, ఇదే తండాకు చెందిన బానోత్ బికారి నుండి 40 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు.అదేవిధంగా మంచ్యతండాకు చెందిన భూక్యా సైదాను కొత్తతండాకు చెందిన బానోత్ మార్వాడిని అరెస్టు చేశామన్నారు.పాలకవీడు మండలంలోని బెట్టెతండాలో దాడులు నిర్వహించి 750 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు.ఈ దాడుల్లో రాకేష్ ,మల్లయ్య,శంకర్, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొల్లూరు గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ధార జోగాయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొరుకుప్పల కిష్టయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి, అయిలి కృష్ణ, శ్రీపాల్ రెడ్డి, ఓదయ్య, సుధాకర్, మధు ,వినయ్, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి కుటుంబానికి అండగా ఉంటా

- చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరకాయల యాదగిరి కుటుంబానికి అండగా ఉంటానని చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని 8వ వార్డ్ రామ్‌నగర్‌కు చెందిన యాదగిరి శుక్రవారం అకాల మృతి చెందడం పట్ల చామల స్పందించారు. యాదగిరి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా చామాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చామాల కిరణ్ కుమార్ రెడ్డి యువసేన నాయకులు హిరకర్ శ్రీను సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, సిద్దేశ్ శేఖర్, ఏడబోయిన సుధాకర్ ఎల్లయ్య, కుర్మా సుధాకర్ పాల్గొన్నారు.

- పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల కసరత్తు షురూ
- భువనగిరి ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన ప్రధాన పార్టీలు

ఎవరి ధీమా వారిదే !



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ఆయా పార్టీలు పని చేస్తున్నాయి. భువనగిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపి అభ్యర్థులను ఖరారు చేసింది. ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులతో పాటు ఆయా పార్టీలు సామాజిక వర్గాల వారిగా సమీకరణాలు చేసుకున్నాయి. 2007 నిర్వహించిన పునర్విభజనలో భాగంగా ఏర్పడ్డ భువనగిరి పార్లమెంటు స్థానానికి 4వ సారి ఎన్నిక జరగనుంది. 2009లో మొదటి సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవగా 2014లో టిఆర్ఎస్‌కు చెందిన బూర నర్సయ్యగౌడ్ గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందారు. ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ రెండుసార్లు టిఆర్ఎస్ ఒకసారి విజయం సాధించింది.

కాంగ్రెస్ పరిస్థితి..

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ జనగాం మినహాయిస్తే ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు గెలపొందారు. ఇటీవల నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ వ్యాప్తంగా ఓట్లు పోలయ్యాయి. ఆ పార్టీ నుంచి పోటీ చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి సొంత పార్టీ నుంచే అసమతి గళాలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి పార్లమెంటు పరిధిలో గత రెండు పర్యాయాలు ఎంపీలుగా గెలుపొందిన కోమటిరెడ్డి బ్రదర్స్ సంపూర్ణంగా మద్దతు ఇస్తారా లేదా అనేదానిపై ఆయన గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయని పలువురు అనుకుంటున్నారు.భువనగిరి ఎంపీ స్థానాన్ని బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని కోరుతూనే తమ కుటుంబ సభ్యుల పేర్లు ను అధిష్టానం వద్ద ఉంచినట్టు చర్చ జరిగింది. కోమటిరెడ్డి బ్రదర్స్ నిర్ణయానికి వ్యతిరేకంగా అధిష్టానం అభ్యర్థి ఎంపిక చేయడంతో ఆ బ్రదర్స్ ఎన్నికల్లో మనస్ఫూర్తిగా పనిచేస్తారా లేదా అనే దానిపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

బీఆర్ఎస్ విషయానికొస్తే..

2014 పార్లమెంట్ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉంది. ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్ల లేదు. ఆ పార్టీ నుంచి భువనగిరి ఎంపీగా పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్ 4,48,245 కోట్లు సాధించి అప్పటి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై విజయం సాధించారు. తిరిగి 2019లో నిర్వహించిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో లేకపోవడంతో ఆ పార్టీ నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకు రాని పరిస్థితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చసి ఓడిపోయిన బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్ ను ఆ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టింది. బీఆర్ఎస్ నుంచి భువనగిరిగి టికెట్ ఆశించిన వారిలో మాజీ శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి కుమారుడు కొడుకు అమిత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గంగిడి మహేందర్ రెడ్డి ఉండగా క్యామ మల్లేష్ కు పోటీ చేసే అవకాశం దక్కింది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న శాసనసభ నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనగాం మినహాయిస్తే ఆరు నియోజకవర్గాలు ద్వితీయ స్థానంలో ఓట్లు సధించారు. టికెట్ ఆశించి భంగపడ్డ ఆ పార్టీ నాయకులు క్యామ మల్లేష్ కు పూర్తిస్థాయిలో సహకరిస్తారా లేదా వేచి చూడాల్సి ఉంది.

బీజేపీ విషయానికొస్తే..

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లను మాత్రమే అతి తక్కువ ఓట్లను మాత్రమే సాధించగలిగింది. 2009లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి చింత సాంబమూర్తి పోటీ చేయగా 45 8 98 ఓట్లు వచ్చాయి వచ్చాయి.2014లో నల్లు ఇంద్రసేనారెడ్డి పోటీ చేయగా ఒకటి 1,83,217 కోట్లు వచ్చాయి.2019లో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్రావు పోటీ చేసి 65,4 57 ఓట్లు సాధించగలిగారు. 2023 మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా టికెట్ ఆశించి భంగపడ్డ బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరారు. 2009లో ఎంపీగా గెలుపొందిన ఆయనను బిజెపి ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. 2009లో రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అప్పట్లో ఆయన గెలుపు సునాయసమైంది. ప్రస్తుతం బిజెపికి దేశవ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతుండడంకు తోడు నియోజకవర్గంలో ఆ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు చూసినట్లయితే బూర గెలుపు అంత సునాయాసం కాదనే చర్చ జరుగుతోంది.

సీపీఐ(ఎం)విషయానికొస్తే..

గత 30 ఏళ్లుగా పార్టీలో పూర్తి కాలం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌ను అభ్యర్థిగా బరిలోకి దింపింది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు శాసనసభ నియోజకవర్గాల్లోనూ కమ్యూనిస్టు పార్టీకి మంచి పట్టు ఉంది. గతంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి మొదలుకొని నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజల్లో ఉండి పోరాటాలు చేస్తున్నారు. గతంలో ఏడు నియోజకవర్గాల్లోనూ సీపీఐ(ఎం) అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన చరిత్ర ఆ పార్టీ ఉంది. 2009 లో నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) నుండి నోముల నరసింహయ్య పోటీ చసి 3,64,215 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 2014 ఎన్నికల్లో చెరుపల్లి సీతారాములు పోటీ చేసి 54,035 ఓట్లు సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి జహంగీర్ ను ఇప్పటికే జిల్లా కేంద్రంలో పార్లమెంట్ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశం సైతం నిర్వహించింది. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న తాము పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరానున్నట్లు ప్రకటించింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నకిరేకల్ శాసనసభ నియోజకవర్గం బొమ్మగాని ధర్మ బిక్షం, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నర్రా రాఘవరెడ్డి, నోముల నరసింహయ్య ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. శాసనసభ పక్ష నేతలుగా బాధ్యతలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కొండిగారి రాములు, మస్కు నరసింహ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బి.నారాయణ రెడ్డి, మల్లు స్వరాజ్యం ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. భువనగిరి నియోజకవర్గంలో రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి గెలుపు పొందారు. ఆలేరు నియోజకవర్గంలో ఆరుట్ల కమలాదేవి, ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించింది. మునుగోడు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) బలపరిచిన ఉజ్జీని నారాయణరావు, పల్ల వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. జనగాం నియోజకవర్గంలోనూ జి గోపాల్ రెడ్డి,ఆసిరెడ్డి నరసింహారెడ్డి, చారగొండి రాజారెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.



మంత్రిని కలిసిన పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ శుక్రవారం హైదరాబాదులో చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వారి నివాసం వద్ద కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారికి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల చేనేత మరియు పవర్ లూమ్స్ పథకాల గురించి వినతి పత్రం ఇచ్చి వివరించారు. గత ఐదు నెలలుగా చేనేత మిత్ర పథకం చేనేత కార్మికులకు డబ్బులు పడలేదని, గత నాలుగు నెలల నుండి త్రీఫ్ట్ పథకం కింద లబ్ధిదారులు వారి వాటాను వారి ఖాతాలో జమ చేసినప్పటికీ ప్రభుత్వం వాటా డబ్బులు నేటి వరకు వారి ఖాతాలలో జమ చేయలేదని తెలిపారు. చేనేత ఇన్సూరెన్స్ పథకం వచ్చే ఆగస్టుతో ముగుస్తుందని కనుక ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బులు విడుదల చేయాలని కోరారు. చేనేత కుటీర పరిశ్రమ పవర్లూమ్ వారికి ఉచిత కరెంటు ఇవ్వాలని, చేనేత మరమగాల వారికి పనికి అనుగుణంగా ఇల్లు నిర్మించుకోవడానికి పది లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీగా ఇవ్వాలని తమిళనాడు మాదిరిగా కొత్త పవర్ రూంలో అనుబంధ పరికరాలు కొనుగోలు చేసిన వారికి 50శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ ,జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి బింగి వైకుంఠం, కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్లంబాయి బూత్ అధ్యక్షునిగా బాలరత్నం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లంబాయి భారతీయ జనతా పార్టీ 64వ బూత్ అధ్యక్షులుగా బత్తిని బాలరత్నంను బీజేపీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు కంది ధాన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి శ్రీనివాస్, కొంగరి వేణు కుమార్ ప్రధాన కార్యదర్శిగా కంకల భాస్కర్ సహాయ కార్యదర్శులుగా తాటి శివ బాలం వెంకటేష్ కమిటీ సభ్యులుగా బాలం రాజశేఖర్, సుర్కంటి సంజీవరెడ్డి, బాలం అశోక్, కంకల రామలింగం,గణేష్, మహేష్,రోహిత్, శివ,కృష్ణయ్య,రాకేష్, వేణు, శేఖర్, పవన్, విగ్నేష్, నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంది లక్ష్మారెడ్డి, కైరంకొండ అశోక్ యువజన మోర్చా మండల అధ్యక్షులు పబ్బు వంశి గౌడ్ రవీందర్ రెడ్డి, గుర్రం లింగారెడ్డి, కంది మల్లారెడ్డి, కంకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి పరిధిలోని ముక్తాపూర్‌లో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో అలంకరించిన రథంపై చెన్నకేశవ స్వామిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశ్వర్లు, తడక రమేష్, భారత లవ కుమార్ ఒకటో వార్డ్ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి రెండో వార్డ్ కౌన్సిలర్ కొంగర్ కృష్ణ, బండారు ప్రకాష్ రెడ్డి ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్ మునుకుంట్ల బాలచంద్రం, గుండ్ల శంకర్, సిద్ధ గొని రాజ మల్లేష్, కొండమడుగు ఎల్ల స్వామి, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, ఇట్టమోని నరేందర్ గారు, నార్ల కంటి రామ్ రెడ్డి, ఇటమోని మహేష్, బండారు బాల్ రెడ్డి, బద్దం రాజు, ధర్మకర్తలు గోదాసు శ్రీశైలం ముదిరాజ్, ఉడుగు శ్రీకాంత్ గౌడ్, కొండమడుగు శ్రీకాంత్, బండారు వినోద్ రెడ్డి,కూతడి ప్రభాకర్, గొలనుకొండ మమతా శ్రీశైలం, బద్దం నరసింహ, ఒంటెద్దు శేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు తూండ్ల నరసింహమూర్తి, భక్తులు సిద్ధగోని మహేష్, బండారు శేఖర్ రెడ్డి, ఇట్టమోని, నర్సింహా, గుండ్ల నవీన్ కుమార్, గుండ్ల వేణు, ఒంటెద్దు ఎల్లయ్య, పుట్టపాక వెంకటేష్ పాల్గొన్నారు.

అవినీతి చేసింది కాబట్టే రాజీనామా చేసింది

- దుబ్బాక ఎంపీటీసీ మాదూరీ జ్యోతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండల ప్రజా పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధులను మొత్తం కూడా సభ్యుల తీర్మాణాలు, ప్రొసిడింగులు లేకుండానే పనులు చేసి, పనులు చేయని వాటికి కూడా చేసినట్లుగా బిల్లులు సృష్టించి డబ్బులను దుర్వినియోగం చేశారని, ఆమె చేసిన అవినీతిపై చర్చ జరపాలని మండల పరిషత్ సమావేశంలో సభ్యులందరం కోరామని, ఆమె పట్ల ఎంపీటీసీ సభ్యులు ఎవరు కూడా దురుసుగా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఆమె పట్ల గౌరవంగానే వ్యవహరించామని, 30వ తేదీన అవిశ్వాసంలో బలం నిరూపించుకోవడం కోసం బలంలేక, తన తప్పులు బయటపడతాయనే సాకుతోనే రాజీనామాకు సిద్ధమైందని, రాజీనామా లేఖలో ఎవరి ఒత్తిడి లేకుండా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశానని చెబుతూనే అధికార పార్టీ ఎంపీటీసీలు ఇబ్బందుల గురి చేశారని చెప్పడం సమంజసం కాదన్నారు.

ఆర్థిక సహాయం చేసిన సాయికుమార్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన ఏర్పుల ఇస్తారి(67) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ వెంటనే స్పందించి, భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇస్తారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో కూనూరు రాజు, కదారి దేవుడు, కూనూరు బక్కులు, మేడి కృష్ణ, బిఎస్ యాదవ్, జెల్ల శ్రీనివాస్, పబ్బు దనంజయ్, కూనూరు వెంకటేష్, గోగు సతీష్, బద్దుల మహేష్, కదారి అభి, ఎస్కే. మొహిన్ తదితరులు ఉన్నారు.



మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ద్రోహదపడతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. శుక్రవారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు. అన్ని రంగాల్లో యువత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తడక రమేష్ మున్సిపల్ వైయస్ చైర్మెన్ బత్క లింగుస్వామి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షులు తడక గౌరీ శంకర్, 11 వార్డు కౌన్సిలర్ కుడికల అఖిల బలరాం, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సురపల్లి రాము పలాధి యాదగిరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్, ఉపాధ్యక్షులు రుద్రచందు, ప్రధాన కార్యదర్శి అడేపు అరవింద్, సహాయ కార్యదర్శి అటిపాముల దర్మెందర్, కోశాధికారి సురపల్లి జగదీష్ సంఘం సభ్యులు మదినాల మహేష్, బోగ సాయి తేజ, ముషం శ్రీనివాస్, ఉదయ్ కుమార్, ఎలే శివ శంకర్‌లు పాల్గొన్నారు.



చిన్నారి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఇటీవలే రెండేళ్ల చిన్నారిని అత్యాచారం చేసిన నిందితుడిని శిక్షించాలని కోరుతూ గురువారం ఐద్వా చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అత్యాచారానికి గురైన రెండేళ్ల చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బతుకుతెరువు కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులో కంపెనీలో పని చేయడానికి అనేక కుటుంబాలు వలస వచ్చాయి. అభంశుభం తెలియని రెండేళ్ల చిన్నారిని చిదిమేసిన నిందితుడిని పోక్సో చట్టం కింద శిక్షించాలని యాదాద్రిభువనగిరి జిల్లా ఐద్వా కమిటీ అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు ప్రతి చోట జరుగుతున్నా ప్రభుత్వం సరైన శిక్షలు వేయకుండా ఉండడం వల్లనే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. సమాజంలో ప్రతి మహిళలపై ఇటువంటి సంఘటన జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని అవ్వారు రామేశ్వరి ఖండించారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా చిన్నారిని ఆదుకోవాలని అవ్వారు రామేశ్వరి ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శించిన వారిలో అండాలు, జయమ్మ రేష్మి, గోవర్ధన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని కలిసిన చామల



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాదులో శుక్రవారం, కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సహకరించినందుకు ధన్యవాదాలు చెప్పారు.

టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణములో తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త అధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తార కరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్,పార్లమెంట్ రైతు కార్యదర్శి నాయిని విద్యా సాగర్,పట్టణ,ఉపాధ్యక్షులు సిరికొండ సైదులు,నాయకులు బర్ల యాది రెడ్డి, ఇటుకల స్వామి, దాసరి కృష్ణ పాల్గొన్నారు.


బుస్సా విశ్వనాథం మృతి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని యాదగిరిగుట్ట శ్రీ వాసవి నిత్యాన్న సత్రం, లోటస్ టెంపుల్ పాలకవర్గ సభ్యులు బుస్సా విశ్వనాథం మృతి చెందారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలను భువనగిరిలో నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘానికి, వాసవి సత్రం లోటస్ టెంపుల్ కు ఆయన ఎనలేని సేవలు అందించారు. ఆయన మృతి పట్ల వాసవి సత్రం లోటస్ టెంపుల్ పాలక వర్గం సంతాపం తెలియజేశారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి దడిపెల్లి ప్రభాకర్



నవతెలంగాణ-మోత్కూర్

ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో, దళారులకు దాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని, ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని, రైతు సంఘం మండల కార్యదర్శి మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అరు కాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, భూగర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో పంటలు ఎండి పోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైన,ప్రభుత్వంసకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో, దళారులు రంగంలోకి దిగి, ప్రభుత్వ మద్దతు ధరకంటే, క్వింటాలుకు తరుగు, కమిషన్ పేరుతో, దాదాపు నాలుగు వందల రూపాయలు తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని, అన్నారు. ఇప్పటికే పంటఎండి పోయి, నష్టపోయిన రైతులు, అకాల వర్షాలు నష్టం కలిగిస్తాయని భయంతో దళారులకు అమ్ముతున్నారని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్నిబ్యాగుల, లారీల కొరత లేకుండా, మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండ చర్యలు తీసుకోవడం తోపాటు, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలి


- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-రాజాపేట

ఈనెల 28న కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు కమిటీలకు అభినందనలు తెలియజేస్తూ కోర్టులలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. భువనగిరి అధ్యక్ష కార్యదర్శులు బబ్బూరి హరినాథ్, ప్రధాన కార్యదర్శి కుక్కదువు కృష్ణ, రామన్నపేట అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ మజీద్, కెమా రామదాసు, ఆలేరు అధ్యక్షుడు జూకంటి రవీందర్, చౌటుప్పల్ అధ్యక్ష కార్యదర్శులు ఉడుగు శ్రీనివాస్, రాపోలు వేణు, మరియు అన్ని బార్ అసోసియేషన్స్ ఆఫీస్ బేరర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ శుభాభివందనాలు తెలియజేశారు. జిల్లాలోని వివిధ కోర్టు సముదాయాలకు సొంతభవనాలు, కోర్టులలో సరియైన సిబ్బంది లేక, ఉన్న కోర్టులలో మౌలిక సదుపాయాలు న్యాయవాదుల విశ్రాంతి గదులు, మంచినీరు, మరుగుదొడ్లు, లేక క్లైంట్లు మరియు లాయర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను పై స్థాయి జడ్జిల దృష్టికి తీసుకుపోయి సమస్యల సాధనకు కృషి చేయాలని జిల్లాలో పెరుగుతున్న క్రైమ్ రేటును తగ్గించేందుకు బార్ మరియు బెంచ్ సమన్వయంతో కృషి చేయాలని అన్ని కమిటీలు ఐక్యంగా ముందుకు పోయి విజయాలు సాధించాలని ఆయన కోరారు.

గ్రామస్తుల గస్తీ అభినందనీయం

- దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి : సీఐ కొండలరావు



నవతెలంగాణ-రాజపేట

గ్రామంలో దొంగతనాలు జరగకుండా ప్రజలు గస్తీ నిర్వహించడం అభినందనీయమని యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు అన్నారు. గురువారం రాత్రి రాజపేట మండల కేంద్రంలో మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజలు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, ఇంటికి తాళం వేసి ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, ఆ సమయంలో విలువైన వస్తువులను నగదును ఇంట్లో పెట్టుకోవడం శ్రేయస్కరం కాదన్నారు. దుకాణం యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలలో యువకులు, గ్రామస్తులు, వ్యాపారులు రాత్రి వేళలో గస్తీ చేయడం అభినందనీయమని దీంతో మండలంలో దొంగతనాలు జరగడంలేదని మరో మూడు నెలల పాటు తప్పకుండా గస్తీ నిర్వహించాలని కోరారు. గ్రామస్తులతో గస్తీలు నిర్వహించడం, అర్ధరాత్రి వేళలో అన్ని గ్రామాలలో పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించడం పట్ల ఎస్సై సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఎలాంటి సమస్యలు వచ్చినా రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి అందుబాటులో ఉంటారని ఇతర పోలీసు సిబ్బందితో వెంటనే స్పందిస్తారని చెప్పారు. పిల్లలకి, డ్రైవింగ్ లేని వారికి వాహనాలను ఇవ్వద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కీసర స్వామీ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

సీనియర్ నాయకులు కీసర స్వామీ మృతి పార్టీకి తీరనిలోటు అని సీపీఐ నాయకులు ఎలగందుల అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పెల్లికి చెందిన కీసర స్వామీ ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మృతిచెందడంతో శుక్రవారం ఆయన మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, నరిగే యాదయ్య, కట్ల యాదగిరి, యాస జనార్ధన్ రెడ్డి, సుద్దాల సాయికుమార్, కవటి సుధాకర్, సలిగంజి కృష్ణ కుమార్, పలుసం సోమల్లు, నోముల నర్సయ్య, కన్నబోయిన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, మామిడికాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

- తహసిల్దార్ ఎస్.కె జమీరుద్దీన్



నవతెలంగాణ-నకిరేకల్

మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని నకిరేకల్ తహసిల్దార్ ఎస్ కే.జమీరుద్దీన్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని చీమలగడ్డ ప్రాంతంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం దృష్టిలో ఉంచుకొని మట్టి తాలు లేకుండా కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది నాగరాజు, సైదులు, రైతులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని వెల్వర్తి గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భముగా 60 సంవత్సరాల వయస్సు పైబడిన 92 మంది వృద్దులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చల్లా జయ శ్రీ, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, లావణ్య, జ్యోతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు రెడీ



- ప్రధాన పార్టీల మధ్య రసవత్తర పోటీ
- భువనగిరిలో చతుర్ముఖ పోటీ
- నల్లగొండలో త్రిముఖ పోటీ
- అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులపైనే
- బీఆర్ఎస్‌కు పెద్దదిక్కుగా మాజీ మంత్రి
- ప్రచారానికి సిద్ధపడుతున్న పార్టీలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అసలైన సార్వత్రిక సమరం మొదలైంది.ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో గెలుపు కోసం వ్యూహ, ప్రతి వ్యూహాలకు నాయకులు పదును పెడుతున్నారు. గెలుపే లక్ష్యంగా పార్టీలు వ్యవహరిస్తుండడంతో ప్రచార హోరు షురూ కానున్నది.గతంలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకున్న విషయం తెల్సిందే. కాగా ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ రెండు స్థానాల్లో గెలుపు తమదే అనే దీమాలో ఉంది.ఈ క్రమంలో పరిశీలిస్తే...నల్లగొండపార్లమెంట్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డి,బీఆర్ఎస్ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, బీజేపీ నుండి మాజీ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి లు పోటీలో వున్నారు.ఇక భువనగిరి స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నుండి క్యామ మల్లేష్, సీపీఐఎం నుండి జహంగీర్, బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌లు బరిలో ఉన్న విషయం తెల్సిందే. ప్రధానంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తర్వాత అన్ని పార్టీలు కూడా ఎన్నికల సమరానికి సిద్ధపడుతున్నాయి.ఈ క్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ ,భువనగిరి లోక్‌సభ స్థానాలలో విజయం సాధించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి వ్యూహరచన చేస్తున్నారు. ఇందుకుగాను ఎన్నికల ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిసింది. ఈ వ్యూహంలో భాగంగానే ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాలలో ఘన విజయం నమోదు చేయాలని భావిస్తున్నారు.ఇందుకుగాను నల్గొండ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, భువనగిరి అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి లను భారీ మెజారిటీతో గెలిపించుకొని ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ సత్తాను మరోసారి ప్రతిపక్షాలకు చూపెట్టాలనే కసితో మంత్రులతో పాటు ఆయా నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న గ్యారెంటీ పథకాలతో ఈ ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ భావిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి తన తండ్రి మాజీమంత్రి జానారెడ్డి బ్రాండ్ ను ఉపయోగించుకొని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు.ఈ క్రమంలో ఆయన ఎమ్మెల్యేలను కలిసి మద్దతు కోరుతున్నారు.ఇక రేవంత్‌రెడ్డి అనుచరుడిగా పేరుగాంచిన భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అందరికీ సుపరిచితుడే అయినప్పటికీ ఇక్కడ మాత్రం కోమటిరెడ్డి బ్రదర్స్ మద్దతు మాత్రం ఆయనకు తప్పనిసరిగా కావల్సి ఉంటుంది.ఇకపోతే కకలావికమైన బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడానికి నానాతంటాలు పడిన విషయం తెల్సిందే. ప్రధానంగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డిని అభ్యర్థి గా నల్గొండ స్థానానికి పోటీలో పెట్టగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో మెజారిటీ నియోజకవర్గాలకు చెందని క్యామ మల్లేష్‌ను అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెల్సిందే. ప్రజలకు వీరిద్దరూ కూడా కొత్తమొహాలు కావడం గమనార్హం.నల్గొండ పరిధిలో హేమహేమీలైన గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి,తేరా చిన్నపరెడ్డి ఉన్నప్పటికీ వారిని కాదని కృష్ణారెడ్డికి టిక్కెట్ ఇవ్వడం తెలిసిందే.బీజేపీ అభ్యర్థిగా హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి పోటీ చేస్తున్న విషయం తెల్సిందే. ఇక భువనగిరిలో కూడా జిట్టా బాలకృష్ణారెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, చెరుకు సుధాకర్ తదితరులను పక్కన పెట్టి మెజారిటీ నియోజకవర్గాలకు పరిచయం లేని ఇబ్రహీంపట్నంకు చెందిన క్యామ మల్లేష్‌కు కేసీఆర్ టిక్కెట్ ఇచ్చారు.మరి వీరి గెలుపు బాధ్యతను మాజీమంత్రి జగదీష్‌రెడ్డితో పాటు ఆయా పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలకే అప్పగించినట్లు తెలుస్తుంది.వీరు ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో నీళ్ళు లేక బీడు భూములుగా మారుతున్న పొలాలను అస్త్రంగా చేసుకొని ఎన్నికల ప్రచారానికి సిద్ధపడున్నారు. ఇదిలావుండగా ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న భువనగిరి పార్లమెంట్‌పరిధిలో సీపీఐఎం అభ్యర్థిగా జహంగీర్ పోటీలో వున్నారు.ఇప్పటికే అధినాయకత్వం పలుమార్లు సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ సీపీఐ(ఎం) ప్రచారానికి శ్రీకారం చుట్టింది.ఇకపోతే బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బరిలో ఉన్నారు.ఇక రెండు పార్లమెంట్ పరిధిలో పార్టీలు అభ్యర్థులను ప్రకటించడంతో నాయకులు ఎన్నికల కదన రంగానికి సిద్ధ పడుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు ఎంపీ స్థానాలలో నల్గొండ యంపీ స్థానం సూర్యాపేట జిల్లాలోని సుర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు ఉండగా నల్గొండ జిల్లా పరిధిలో నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాలు ఉన్నాయి. కాగా సూర్యాపేటలో జగదీష్ రెడ్డి తప్పితే బీఆర్ఎస్ మిగిలిన నియోజకవర్గాలలో ఓటమి చెందిన విషయం తెలిసిందే.భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, మునుగోడు, ఆలేరు,నకిరేకల్,తుంగతుర్తి,జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ కూడా మెజారిటీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు.ఈ క్రమంలో దాదాపుగా ప్రధాన పార్టీలు కొత్తవారినే అభ్యర్థులుగా ఎన్నికలో నిలిపింది. వారు చేస్తున్న ప్రయోగం సఫలం అయితదా, విఫలమవుతుందా తేలాల్సి ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో వీరి మధ్య ఎన్నికల పోరు ప్రారంభం కానున్నది. ప్రధానంగా నల్గొండ,భువనగిరి స్థానాల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్, సీపీఐ(ఎం),బీజేపీల మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశం ఉన్నది.నాలుగు పార్టీలు కూడా గెలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీ పోరు తప్పేటట్టు లేదు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-గుండాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం మద్దతు ధర కల్పించి పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో కొంత భాగం పంటలు ఎండిపోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైనా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రంగంలోకి దిగి కేవలం రూ.1,900లకే క్వింటాలు ధర చొప్పున తరుగు, హమాలి, కమిషన్ పేరుతో దాదాపు నాలుగు వందల రూపాయలు తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి నష్టపో యిన రైతులు అకాల వర్షాలు పడితే మరింత నష్టం కలిగిస్తాయని భయంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండల పరిధిలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,గన్నిబ్యాగులు, లారీల కొరత లేకుండా,మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలో మున్సిపల్ పరిధిలో నీటి ఎద్దడి మొదలైందని, నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్ర తినిధులు, అధికారులదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయం ఆవరణలో ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పంపిణీ జరుగుతున్న పరిస్థి తులను పరిశీలన చేసి, నీటి ఎద్దడికి కాకుండా చూడాలని సూచించారు. ఎండల తీవ్రత పెరిగిందని, ప్రజలు తాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి ఎద్దడి తలెత్తకుండా చూసేందుకు అధికారులకు ఆదేశీలించాలని సూచించారు. ఈ సందర్బంగా కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పరుశరాములు, టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు, కిష్టయ్య, లక్ష్మి, జాంగిర్ బి, ఆంజనేయులు, నీలమ్మ, సరళ, తుమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'గాదరి కిషోర్.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు'

నవతెలంగాణ-మిర్యాలగూడ



గత ఎన్నికల్లో ఓడిపోయి గల్లంతయ్యావు... గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు పగిడి రామలింగ యాదవ్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు దొంగ నోట్ల చలామణి చేసి అడ్డంగా దొరికింది దొంగ గాధరి కిషోర్ అని, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేలేదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పారని ఆయన గాదరి కిషోర్ కు బుద్ధి రాలేదని హితువు పలికారు. ఇసుక దందా చేసి కోట్ల రూపాయలు సంపాదించి అడ్డగోలుగా మాట్లాడడం సరైనది కాదన్నారు. రఘువీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నాగార్జున, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, జిల్లా వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మరియరాణి కెథడ్రల్ చర్చిలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. పరిశుద్ధ శిలువ మార్గం నాటక రూపం ద్వారా పురవీధులలో ఊరేగింపు చేసుకుంటూ మరియగిరి గుట్టపై ఏసుప్రభువుకు శిలువ వేశారు. ఈ కార్యక్రమంలో విచారణ ఫాదర్ తుమ్మ జోసెఫ్ గుడ్ ఫ్రైడే విశిష్టతను ప్రజలకు వివరించి ఉపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో విచారణ కౌన్సిల్ సభ్యులు దాసరి శౌరి రాజు, రామినేని కిరణ్, కోరెక్క కిరణ్,గాలి జోజి, ఇటుకలపాటి పవుల్, బాలశౌరి రెడ్డి, లూయిత్ రెడ్డి, మారాను ఆంతోని, పసల బాలశౌరి, మక్కెన ఆరోగ్య రాజు, విచారణ సహాయ గురువు జి. శ్రవణ్, విచారణ క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే ను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్మగూడెంలో మొదటగా ఉదయం గ్రామ పురవీధులలో ఉరేగించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను ప్రభుత్వం తొలగించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శుక్రవారం బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అన్ని అర్హతల అనంతరం డీఎస్సీ పరీక్ష రాసి మెరిట్ వచ్చిన వారినే ఉపాధ్యాయులుగా నియమించారని గుర్తు చేశారు. మరో వైపు ఉపాధ్యాయులు పదోన్నతి పొందడానికి జీవో టెస్ట్, ఈవో టెస్ట్‌లు వున్నాయని వాటి ఆధారంగానే పదోన్నతులు ఇస్తున్నారని మధ్యలో టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధనతో అయోమయానికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి టెట్ పరీక్ష తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్,శ్రీను నాయక్,లాలు నాయక్, దేవి, కొట్యా నాయక్, సైదా నాయక్, జమ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని చౌటుప్పల్ చేనేత సహకార సంఘం ఇన్‌ఛార్జీ కందగట్ల బిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని ఎన్‌సీడీసీ వర్క్‌షెడ్ ఆవరణలో ఆ సంఘం 48వ వార్షిక సాధారణ మహాసభ నిర్వహించారు. సంఘం మేనేజర్ రాపోలు శ్రీరాములు 2022-23 సంవత్సరం ఆడిట్ బ్యాలెన్స్ షీట్‌ను చదివి వినిపించారు. 2023-24 జమఖర్చులను సంఘం సేల్స్ మెన్ గోశిక ప్రభాకర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మాజీ అధ్యక్షులు బడుగు మాణిక్యం మాట్లాడారు. సంఘం సభ్యులు మార్కెట్‌కు అనుగుణంగా వస్త్రాలను ఉత్పత్తి చేసి సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ సభలో చేనేత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, నాయకులు గోశిక నర్సింహా, చక్రపాణి, బడుగు అంజయ్య, గోశిక అంజయ్య, గంజి వెంకటేశం, ప్రభాకర్, ధనుంజయ, వాసుదేవ్, రాములు పాల్గొన్నారు.

నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

నల్గొండ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డిని శుక్రవారం ఆ పార్టీ చింతపల్లి మండల నాయ కులుఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేయాలని వారన్నారు. సన్మానించిన వారిలో చెమమోని రాములు, బొడ్డు మహేష్ గౌడ్, చివర్ల రమేష్ యాదవ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, సైదులు, శివ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నల్లగొండలోని వివిధ ఆసుపత్రులలో నకి రేకల్ నియో జకవర్గానికి చెందిన పలువురు వ్యక్తులు చికిత్స నిమిత్తం వైద్య సేవలు పొందుతుండగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శు క్రవారం పరామర్శించారు. నల్లగొండలోని సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామానికి చెందిన బెల్లి వెంకన్న, అదే ఆసుపత్రిలో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకుని చికిత్స పొందుతున్న నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన మల్లారెడ్డిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. నవ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బ్రహ్మచారిని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమ్మనబోయిన సైదులు నాయనమ్మ, గ్యారా నరేష్ ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వెంకయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నర్సి ంహ పురం గ్రా మానికి చెందిన కంది కంటి వెంకయ్య అనా రోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృత దేహాన్ని సం దర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శు క్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జక్కలి అయిలయ్యయాదవ్ హాజరై ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ జెండావిష్కరించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ సీతయ్య, గంగాపురం దశరథ, మారగోని అశోక్‌గౌడ్, పాశం రఘుపతిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలను వేణుగోపాల్‌రెడ్డి, సిలివేరు నర్సింహా, నల్ల పర్వతాలుయాదవ్, ఎడ్ల రాంరెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎమ్‌డి.వహీద్, ముత్యాల పాపిరెడ్డి, సుంకరి జంగయ్యగౌడ్, ప్రభాకర్, తడక కోటేశ్వర్, చిర్రగోని బిక్షపతి, నూనె వెంకటేశం, గుర్రం నర్సింహా, మల్లేశ్‌యాదవ్, రామకృష్ణ, రవీందర్, అశోక్ పాల్గొన్నారు.

పోలీసులు ఫిర్యాదులు తీసుకోవడం లేదు

- బాధితురాలు ధనావత్ జ్యోతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



హోలీ పండుగ రోజు నాపై దాడి చేసి గాయపరిచితే ఇంత వరకు రూరల్ పోలసులు చర్యలు తీసుకోకపోగా కనీసం ఫిర్యాదు కూడా తీసుకోవడం లేదని ధనావత్ జ్యోతి ఆరోపించారు. శుక్రవారం బాధిత మహిళ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం కొత్తసామ్యతండా గ్రామానికి చెందిన ధనావత్ జ్యోతి ఈనెల 25న ఆమె ఇంటి వద్ద ఉండగా ఆదే (గ్రామానికి చెందిన ధనావత్ చందు, ధనావత్ సైదా, ధనావత్ కుమార్, ధనావత్ వనిత ఆమె భర్త చందులు ఆకారణంగా తనతో గొడవపడి డాడికి పాల్పడ్డారని తెలిపింది. ఎందుకు దాడి చేస్తున్నారని వారిని ప్రశ్నించగా చందు వేరేవారిని కారులో పిలిపించి తనను, తన భర్తను, తన బావలైన ధనావత్ కుర్మా, ధనావత్ సురేష్, తన మరిది ధనావత్ నరేష్‌లను దూషించి దాడికి పాల్పడినట్లు తెలిపారు. అంతలోనే గ్రామ పెద్దలు రాగా దుండగులు కారును వదిలేసి వెళ్లిపోయారన్నారు. తమపై ఆకారణంగా దాడికి పాల్పడిన వ్యక్తులను పట్టుకోని శిక్షించి తమకు న్యాయం చేయాలని బాధిత మహిళ జ్యోతి రూరల్ పోలీసులను కోరగా పోలీసులు ఫిర్యాదు తీసుకోకుండా గత నాలుగు రోజుల నుంచి పోలీస్‌స్టేషన్ చుట్టు తిప్పుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. నిందితుల నుంచి తనకు ప్రాణహాని ఉందని తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ధనావత్ సైదా, మంగా, గ్రామ మాజీ సర్పంచ్ సురేష్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణానికి చెందిన పాల చంద్రయ్య కూతురు వివాహనికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు శుక్రవారం పాల చంద్రయ్య నివాసానికి వెళ్లి అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, శీల సత్యనారాయణ, పోకల రాములు,చిన్న పాక నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు ... యువతి ఆత్మహత్య



నవతెలంగాణ-పెన్‌పహాడ్

అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులకు తాళలేక మనస్థాపానికి గురై యువతి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిండిపోలు అయోధ్య తన కూతురు చందన(23)కు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆనందం వేణుతో మూడేండ్ల కింద వివాహమైంది.కాగా వేణు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం రైల్వే శాఖలో ఉద్యోగం చేస్తున్నాడు.మొదట్లో సజావుగానే సాగిన వీరి కాపురంలో అదనపుకట్నం ఆశ చిచ్చుపెట్టింది.దీంతో ఏడాది కింద మృతురాలి అత్త విజయలక్ష్మి ,భర్త వేణు అదనపు కట్నం వేధింపులకు తట్టుకోలేక భర్తపై అదనపుకట్నం కోసం హింసిస్తున్నారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి చందన తన తల్లిదండ్రుల వద్ద జీవనం గడుపుతుంది.కొంతకాలంగా తనపై నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని, అదనపుకట్నం ఇవ్వాలని అన్నారం గ్రామానికి వచ్చి బెదిరిస్తుండడంతో మనస్థాపం చెందిన చందన ఉరేసుకుని మృతి చెందింది. కాగా మృతదేహాన్ని, సంఘటనా స్థలాన్ని సూర్యాపేట డీఎస్పీ రవి, సీఐ సురేందర్ రెడ్డి, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.మృతురాలి తండ్రి అయోధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.కాగా మృతురాలికి 18 నెలల కుమారుడు ఉన్నాడు.

టీఎస్ఎంసీ సభ్యులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్‌లో ఈ మధ్యనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సభ్యులకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఎస్ఎంసీసభ్యులైన డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నరేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ విష్ణు,లను పుష్పగుచ్ఛాలతో శాలు వాలతో పూల వర్షం కురిపించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ గవర్నమెంట్ ప్రైవేట్ డాక్టర్లు కు సమాజంలోవారికున్న సమస్యలు, ఒత్తిళ్లు, కొత్తగా ఎంబిబిఎస్ పాసైన మెడికల్ స్టూడెంట్స్ కు రిజిస్ట్రేషన్లు , ఇలా పలు సమస్యల మీద టీ ఎస్ఎంసీ టీం త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షులు సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ విభాగాలు ఎన్ని ఉన్నా డాక్టర్లందరూ ఒకటే అని ఒకరు సమస్యను తమ సమస్యగా భావించి డాక్టర్లు కు ఎదు రవుతున్న కష్టనష్టాలను త్వరితగతిన పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ అభినందన సభలో ఐఎంఏ నీలగిరి సెక్రటరీ డాక్టర్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్, డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ సుచరిత, సుబ్బారావు డాక్టర్ దేవాదినం, డాక్టర్ సుధాకర్, డాక్టర్ వినోద్, డాక్టర్ విశ్వ జ్యోతి,డాక్టర్ సంతోష్, డాక్టర్ శశిధర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రితేష్, డాక్టర్ శశాంక,డాక్టర్ గణేష్,డాక్టర్ హరీష్,డాక్టర్ రామ్ మనోహర్, డాక్టర్ వినయ్, చైతన్య, డాక్టర్ ధరణిధర్, డాక్టర్ క్రాంతి, నివేదిత, పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షునిగా రాజు

నవతెలంగాణ-రామన్నపేట

బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులుగా మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గూని రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ గ్రామ గ్రామీణ బలోపేతం కావడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని, జిల్లా అధ్యక్షులు వారు రాజారావు, ఉపాధ్యక్షులు కత్తుల కాన్షిరామ్, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, మాజీ జిల్లా ఈసీ నెంబర్ గ్యార మారయ్య లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తాడోజు శ్రీకాంత్‌రాజ్ అరెస్టు, రిమాండ్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రానికి చెందిన వీరవెల్లి కృష్ణంజలికి సంబంధించిన మోత్కూర్‌రోడ్‌లో ఉన్న 20 గుంటల భూమిని ఒక వ్యాపారి తన అనుచరులతో చంపుతామని బెదిరించి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ శుక్రవారం ఇద్దరు వ్యక్తులను రిమాండ్ చేశామని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాడోజు శ్రీకాంత్‌రాజుతో పాటు తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రానికి చెందిన ఫత్తేపురం విజయ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలని న్యూ కంబాల శివ లీల ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ శివ లీలా రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సమీపంలోని నిరాశ్రయులకు శుక్రవారం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపకులు చిలుముల బాల్ రెడ్డి, సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, బండమీది పరమేశ్వరి, ఆర్‌ఎంపి డాక్టర్లు, సామాజిక సేవ కర్తలు దాసోజు కృష్ణమాచారి, భిక్షాల మహేష్, బడుగుల శ్రీనివాస్, తలారి ప్రవీణ్, లక్ష్మీ గారు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్తా సన్నాహకసభకు తరలిరావాలి

- దేశంలోనే నల్లగొండ ఎంపీ స్థానం అత్యధిక మెజార్టీతో గెలుస్తాం
- మూడు నెలల్లోనే రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లిలో శనివారం జరగనున్న కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సభకు ప్రతి కార్యకర్తా రావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మట్టపల్లిలో సభాప్రాంగణం, హెలీప్యాడ్ అన్నదానసత్రాలను పరిశీలించి మాట్లాడారు. సభకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తప్పకుండా రావాలని పిలుపునిచ్చారు. దేశంలోని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో తాను ఎంపీగా అత్యధిక పార్టీ సభ్యత నమోదు చేయించడం జరిగిందని, అదే స్థాయిలో దేశంలోని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాదని దీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.200 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు.రహదారులకు నియోజకవర్గంలోని మండలాలను కలుపుతూ ఉన్న రహదారులను డబ్బులు రహదారులుగా మార్చేందుకు రూ.130 కోట్లు, హుజూర్‌నగర్ ఆర్‌అండ్‌బీ బంగ్లా అభివృద్ధికి రూ.9క ఓట్లు, తాను గతంలో మంత్రిగా ఉన్న కాలంలో హుజూర్‌నగర్‌లో నిర్మించిన రెండువేల గృహాలను పూర్తి చేసేందుకు రూ.70 కోట్లు మంజూరు,ఐటీఐ కళాశాల మంజూరు చేయించానన్నారు.ఈపనులను ఎన్నికల అనంతరం ప్రారంభిస్తానన్నారు.రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.సభకు ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి,ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్‌శర్మ,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి ,దామోదర్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఇతర నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు.ఈసమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు సామలశివారెడ్డి, మండలఅధ్యక్షుడు భూక్యామంజీనాయక్ ఎంపీపీలు భూక్యా గోపాల్,గూడెపు శ్రీను,పద్మ కోటేశ్వరరావు, నాయకులు ఈడుపుగంటి సుబ్బారావు,సింగారపు సైదులు, దొంగరి వెంకటేశ్వర్లు, గెల్లి రవి,కోతి సంపత్‌రెడ్డి, బచ్చలకూరిబాబు, సక్రునాయక్,మహేష్, బాల,గురవయ్య ,కరీం, ఎంఎం.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలకు నీరు పోసిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు జిల్లా సమీకృత కలెక్టరేట్‌రోడ్డులో మొక్కలకు, చెట్లకు నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.ప్రతి శుక్రవారం వాటరింగ్‌డేగా నిశ్చయించుకొని మొక్కలకు, చెట్లకు నీరు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాను ఒక సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు, ప్రజలు అంతా జనచైతన్యంగా కలిసి చెట్లను, మొక్కలను కాపాడు కోవాలన్నారు. మొక్కలు నాటడమే కాదు సంరక్షించడం కూడా అందరి బాధ్యత అన్నారు.నీరు పోసే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలన్నారు.



వ్యకాస పోరాట ఫలితంగానే..

ఉపాధికూలీలకు దినసరి వేతనం రూ.300కు పెంపు

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ.300 కు పెంచిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికునికి నెలకు కనీస వేతనం రూ.18 వేలివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేసిందన్నారు. సుప్రీంకోర్టు సూచన ప్రకారం ప్రతి కార్మికుడికి రోజు కూలి రూ.600 ఇవ్వాలని ఐదేండ్లుగా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేశామన్నారు.ఆ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఉపాధికూలీలకు వేతనాలు రోజు కూలి రూ.300 కు పెంచిందన్నారు.గతంలో కూలీలకు ఇచ్చిన సమ్మర్ అలవెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, దాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి కూలీలను ఆదుకోవాలని కోరారు.పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, మెడికల్ కిట్లు, టెంటు, పార, గడ్డపార వంటి పనిముట్లు అందు బాటులో ఉంచాల న్నారు. పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



తెలుగువారి ఆత్మగౌరవం కోసంమే టీడీపీ ఆవిర్భావం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పేదలు,తెలుగువారి ఆత్మగౌరవంకోసం టీడీపీ ఆవిర్భవించిందని రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్‌వి.యాదవ్ అన్నారు. ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశారు.నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్.వి.యాదవ్ లు మాట్లాడారు. పేదల కష్టాలు చూసి వారి కన్నీళ్లను తుడిచే అందుకే ఎన్టీఆర్ ఆనాడు టీడీపీ స్థాపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురనగర్ నియో జకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ధీరావత్ మాన్య నాయక్, పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి ఎంకెఐ సిద్ధిక్, తిప్పర్తి మండల అధ్యక్షులు దొంతినేని నర్సింహా రావు, గరిడేపల్లి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, నల్గొండ పట్టణ ప్రధానకార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులు రవి, భూతం వెంకటయ్య పాల్గొన్నారు.





పద్యం అజరామరం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పద్యం తెలుగువారి సొత్తు అని, తెలుగు భాష ఉన్నంతకాలం పద్యం వెలసిల్లుతుందని ప్రముఖ సాహితీవేత్త గంటా జలంధర్ రెడ్డి అన్నారు. సృజన సాహితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో కోమటి మధుసూదన్ రచించిన మధురగీతి ఖండకావ్యం ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత నాలుగు దశాబ్దాలుగా కోమటి మధుసూదన్ పద్య రచనలో రాణిస్తున్నారని కొనియాడారు. గ్రంథ ఆవిష్కర్త డాక్టర్ ఎం పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ పద్య నిర్మాణ శిల్పాన్ని మధుసూదన్ నైపుణ్యంతో సాధించారన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన ప్రముఖ అష్టావధాని అవుసుల భాను ప్రకాష్ మాట్లాడుతూ వస్తు వైవిధ్యంతో కూడిన ఈ ఖండకావ్యం తెలుగు సాహిత్యానికి గొప్ప చేర్పు అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య, పున్న అంజయ్య, గుమిడెల్లి వెంకన్న, సుధాకర్ రెడ్డి, డి. రాములు, డా. సాగర్ల సత్తయ్య, బండారు శంకర్ దాసోజు జ్ఞానేశ్వర్, డా. చింతోజు మల్లికార్జున చారి, కర్నాటి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

'వ్యాపార సంస్థలుగా రాజకీయ పార్టీలు'

నవతెలంగాణ-చండూరు

రాజకీయ పార్టీలు వ్యాపార సంస్థలుగా మారాయని,నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేయాల నుకునేవారు రాజకీయాలలో రాణించలేకపోతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలిఐలయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రజల్ల లింగయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు,పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, నాయకులు పుప్పాల యాదయ్య గంట అంజయ్య తోకల యాదయ్య బోడ బిక్షం, పగిళ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : టీడీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య ఇంటి ముందు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్క రాం భానేశ్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు అంతటి రాములు, మునిసిపాలిటీ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్కె లతీఫ్ పాల్గొన్నారు.



చండూరులో...

మహనీయుల జయంత్యుత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల కుల సంఘాల ప్రజా సంఘాల వామపక్ష సంఘాల నాయకుల సమావేశం 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే విదంగా ఏప్రిల్ 5 న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి రోజున భువనగిరి పట్టణంలో నిర్వహించే భీమ్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం మండలం సీపీఐ(ఎం) పట్టణ అధ్యక్షులు మాయ కృష్ణ, సిపిఐ మండల నాయకులు ఏశాల అశోక్, బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు కలకుంట్ల జయ, అనంతలక్ష్మ వివిధ సంఘాల నాయకులు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ సందెల శ్రీనివాస్ మాదిగ టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిలుగొండ శివశంకర్ సిరిపురం శివలింగం ఇటుకల దేవేందర్ గ్యాస్ చిన్న పాల్గొన్నారు.





దేవాలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-చింతపల్లి

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తీదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దేవాలయాల అభివృద్ధి జరిగిందన్నారు.గుట్టమీడికి రోడ్డు కావాలని తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ యాదవ్ కోరాగా సవత్సరం లోపుఁడ్డు ప్లాన్ ప్రకారం వేపిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఎంపీపీకొండూరు భవాని పవన్ కుమార్,దేవరకొండ ఏపీపీ జాన్ యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నర్సింహ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాన్,సిరందాసు కృష్ణయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షలు,తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, హరినాయక్, ధరణిపతి రమణ రావు,కొరివి యాదగిరి, సోనాగంటి కృష్ణమా చారి,మోర కిరణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మిస్సింగ్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండలంలోని చిన్న అడిచర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు కంచర్ల మధుకర్ రెడ్డి (33) ఈనెల 13వ తేదీన ఇంటి నుండి ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకపోవడంతో తండ్రి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. కనిపిస్తే పోలీస్ 8712670226, 8712670157 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. తండ్రి ఇచ్చిన మిస్సింగ్ మిస్సింగ్ ఫిర్యాదు పై కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ-మోత్కూర్

ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోంచి దొంగ పుస్తెలతాడు లాక్కెళ్లిన ఘటన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందినగడ్డం యాదమ్మ ఆమె భర్త వేసవి కావడంతో ఇంట్లో ఉక్కపోత భరించలేక భర్త ఆరు బయట పడుకుంటుండగా, యాదమ్మ వరండాలో నిద్రిస్తున్నది. శుక్రవారం తెల్లవారు జామున రెండున్నర గంటల సమయంలో యాదమ్మ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును గుర్తు తెలియని దొంగ కత్తిరించి చోరీ చేశాడు. మెడపై నుంచి ఏదో పారుతున్నట్లు అనిపించి మేల్కొన్న యాదమ్మ మెడలో చూసుకోగా పుస్తెలతాడు కనిపించలేదు. దీంతో కేకలేస్తూ ఎవడో దొంగ పుస్తెలతాడు ఎత్తుకెళుతున్నాడని భర్తను లేపగా దొంగ పారిపోతూ కనిపించాడు. భర్త వెంబడించినప్పటికీ దొంగ పరారయ్యాడు. ఇంతలో ఇరుగుపొరుగు వాళ్లు లేచి కాలనీ అంతా గాలించినప్పటికీ ఆ దొంగ కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.2 లక్షల విలువైన పుస్తెలతాడును దొంగ ఎత్తుకెళ్లడంతో బాధితురాలు యాదమ్మ విలపించింది. భువనగిరి క్రైం బ్రాంచ్ సీఐ నాగరాజు, ఎస్ఐలు తిరుపతిరెడ్డి, హెచ్.విజయ్ భాస్కర్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కాగా ఇటీవల మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో ఉన్న సీసీ కెమెరాలేవీ పనిచేయకపోవడంతో దొంతతనాలకు సంబంధించి ఆధారాలేవీ దొరక్కపోవడంతో క్రైం బ్రాంచ్ పోలీసులు స్థానిక పోలీసుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ఏప్రిల్ 1న కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఏప్రిల్ 1న జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా విస్తృత సమావేశకానికి ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

మహారాజశ్రీ రామన్నపేట అదనపు
జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. NO. 171 OF 2022

Between:
1. గంగుల సోమిరెడ్డి 2.గంగుల ప్రసన్న
..... వాదులు

మరియు

గంగుల రాంరెడ్డి మరియు ఇతరులు
.....ప్రతివాదులు

To
D-4 :- కోయ (గంగుల) సంజు భార్గవి @భార్గవి, భర్త : దేవేందర్‌రెడ్డి, వయస్సు : 26 సం. లు వృత్తి: గృహిణీ, నివాసము : కొనతాలపల్లి గ్రామం, తిప్పర్తి మండలం, నల్లగొండ జిల్లా.

పై నెంబరు గల ఇంజక్షను దావాలో మీ యొక్క హాజరు నిమిత్తము గౌరవనీయ కోర్టు వారు 12-04-2024 తేదీకి వాయిదా వేసివున్నారు. కావునా సదరు తారీఖున ఉదయం 10-30ని. కి మీరు స్వయముగా కానీ, అడ్వకేట్‌ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షములో కేసు విచారణ జరిపి దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాదుల తరపున అడ్వకేట్
బాసరాజు అశోక్‌కుమార్, ఎంకామ్ ఎల్ఎల్‌బీ
రామన్నపేట,
యాదాద్రి భువనగిరి జిల్లా,
సెల్: 9849510591.

భువనగిరి కాంగ్రెస్ ఎంపీగా చామల గెలుపు ఖాయం

- ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు టి.మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి చెప్పారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం హర్షణీయ మన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తు న్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటీపాముల పెద్దులు తదితరులు ఉన్నారు.



నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సిరిగిరి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సిరిగిరి వెంకటరెడ్డి, కార్యదర్శిగా గిరి లింగయ్య గౌడ్ ఎన్నికయ్యారు. నల్గొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ పోటీ లో వారు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాస చక్రవర్తి, పులిజాల కార్తిక్, సంయుక్త కార్యదర్శిగా మామిడి ప్రమీల, కోశాధికా రిగా మంచుకొండ రమేశ్, గ్రంథాలయ కార్యదర్శిగా అజ్మీర్ ఖాన్, కల్చరల్ కార్యదర్శిగా బి. నగేశ్, క్రీడల కార్యదర్శిగా సూర రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా బి. అశోక్, నిమ్మల భీమార్జునరెడ్డి, మంద నగేశ్, జి. కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సాజీ, సత్తయ్యలు ఎన్నికయ్యారు.

